### దటీజ్ తెలంగాణ

**సంక్షేమం**

రాష్ట్రంలో.. వైద్య విద్య, పాఠశాలలు, కళాశాలలు, దవాఖానలు, జెన్‌కో వంటివి ప్రభుత్వ ఆధీనం. సంరక్షణ పథకాలు.

కేంద్రంలో.. బ్యాంకుల బీమాలు సహా ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ, కార్పొరేట్ సంరక్షణ పథకాలు.




**జర్నలిస్టు హెల్త్ స్కీం**

ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు కూడా సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ సర్కారు అమలు చేస్తున్నది. రూ.100 కోట్ల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి జర్నలిస్ట్ హెల్త్ స్కీంను ప్రవేశ పెట్టి ఉచిత వైద్యం అందిస్తున్నది.

ప్రారంభం 2016

### సోషల్ యాంగిల్




**మరువం ఆ గతం**

ఆనాడు అవమానం..
ఈనాడు గుర్తొచ్చిన గౌరవం..
పీవీపై ఎందుకీ బూటకం..
ఓ ప్రియాంకమ్మా
బాగుందమ్మ నాటకం..
మే మరువం ఆ గతం.



**అదొక్కటే మిగిలింది**

తేలింది.. స్కాంగ్రెస్ గారడీలు నమ్మరని
సమజైంది.. ఆమీలు అట్టివేనని
తెల్సింది.. ఓటమి తథ్యమని
ఇగ మిగిలింది
'బెటర్ లక్ నెక్ట్ స్టైమ్' అనుడొక్కటే.




**100% గ్యారంటే..**

స్కాంగ్రెస్‌కు ఓటేస్తే..
కటిక చీకట్లు గ్యారంటే
కాళరాత్రులు గ్యారంటే
రైతుల కంట కన్నీరు గ్యారంటే
ఆర్నెల్లకోసారి కుర్సీ మార్పుడు గ్యారంటే
చేయిచ్చుడు గ్యారంటే
తెలంగాణ ఆగమవుడు 100% గ్యారంటే.

• సురేందర్ బండారు

**నమస్తే తెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ**

సీమాంధ్ర సోదరులను కేసీఆర్ కడుపులో పెట్టి చూసుకున్నారు. తెలంగాణ వస్తే అది జరుగుతుంది.. ఇది జరుగుతుంది.. అని గత పాలకులు సీమాంధ్రులను భయభ్రాంతులకు గురిచేశారు. కానీ ఈ పదేండ్లలో అలాంటి ఘటన ఏదైనా జరిగిందా? అన్నదమ్ముల్లా అందరూ ప్రశాంతంగా ఉన్నారు. గతంలో కంటే ఉపాధి అవకాశాలు పెరిగాయి. వ్యాపారాలూ సాగుతున్నాయి. అందుకే ఓటు వేసే ముందు సీమాంధ్ర సోదరులు ఒక్కసారి ఆలోచించాలని చెబుతున్నారు ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళి. ఈ ప్రాంత అభ్యున్నతిని కాంక్షించే వ్యక్తిగా.. అభివృద్ధిని మాత్రమే చూసి ఓటు వేస్తానని చెబుతున్న ఆయన 'నమస్తే తెలంగాణ'తో ముచ్చటించారు.



# సొంత బిడ్డల్లా.. చూసుకుంటున్నారు

- సీమాంధ్రులను కేసీఆర్ కడుపులో పెట్టుకున్నారు
- ఓటు వేసే ముందు సెటిలర్స్ ఆలోచించాలి
- 'నమస్తే తెలంగాణ'తో పోసాని కృష్ణమురళి

**మలి దశ తెలంగాణ ఉద్యమం గురించి ఏం చెబుతారు?**

తెలంగాణ బిడ్డల అమాయకత్వాన్ని కొందరు ఆంధ్రా ప్రాంత నాయకులు క్యాష్ చేసుకున్నారు. ఇక్కడి సంపదను దోచుకుతింటున్నా ఇక్కడి ప్రజలు ఏమీ చేయలేని పరిస్థితి. ఆఖరికి నీళ్లు తరలించుకున్నా, నిధులు మళ్లించినా.. నియామకాల్లో ద్రోహం చేసినా కిక్కురుమనలేదు. తెలంగాణకు తామే నాగరికత నేర్పించామని, సన్నబియ్యం తినడం, సరైన బట్ట కట్టడం, ఎలా బతకాలో చూపించామనే ధోరణిని విస్తృతం చేయడం.. ఇక్కడి వారిని కాలి కింద చెప్పులా చూస్తుండటాన్ని తట్టుకోలేకనే ఉద్యమించారు. ఎంతోమంది స్వరాష్ట్రం కోసం ప్రాణత్యాగాలు చేశారు. వారి ఆత్మబలిదానాలు చూడలేకనే.. చివరి చావు తనదే కావాలని కేసీఆర్ ఉద్యమించారు. చావు అంచుల దాకా వెళ్లారు. అందువల్లనే తెలంగాణ ఇచ్చారు. ఇప్పుడేదో కాంగ్రెస్ నాయకులు తెలంగాణపై ప్రేమ ఉన్నట్టు మాట్లాడుతుండటం కపట ప్రేమనే చెప్పాలి.

**ఇక్కడివారు ఎలా ఉద్యమించారని మీరు భావిస్తున్నారు?**

దేశంలో రాష్ట్రాల విభజన కోసం చాలా ఉద్యమాలు జరిగాయి. వాటిలో ఆయా ప్రాంతాల్లో ఉంటున్న స్థానికేతరులను జుట్టుపట్టి కొట్టి, ఆస్తులు ధ్వంసం చేసి, అవసరమైతే హత్యలు చేసిన చరిత్రలున్నాయి. కానీ, తెలంగాణ ఉద్యమంలో ఒక్క ఆంధ్రా ప్రాంతపు బిడ్డ రక్తం కూడా చిందలేదు. వేలాది మంది విద్యార్థులు లాఠీ దెబ్బలు తిన్నా.. మా పిల్లలపై ఒక్క దెబ్బ కూడా పడలేదు. స్వరాష్ట్రం కోసం వారు ప్రాణాలు తీసుకున్నారే కానీ.. ఆంధ్రోళ్లను పల్లెత్తు మాట అనలేదు.

**హైదరాబాద్ అభివృద్ధిపై ఏమంటారు?**

నేడు బడికి పోతే విద్యార్థిలా, గుడికిపోతే భక్తుడిలా.. తెలంగాణకు వస్తే తెలంగాణ బిడ్డగా ఉంటా. దేశం మొత్తాన్ని తనవైపు తిప్పుకొనేలా హైదరాబాద్‌ను అభివృద్ధి చేశారు సీఎం కేసీఆర్. నగరవ్యాప్తంగా విశాలమైన రోడ్లు, ఫ్లై ఓవర్లు, మెట్రో, ఐటీ పరిశ్రమలతో హైదరాబాద్ అలరారుతున్నది. అనతికాలంలోనే హైదరాబాద్ న్యూయార్క్‌ను తలదన్నేలా అభివృద్ధి చెందింది.

**'మిషన్ భగీరథ' నీళ్లు ఎప్పుడైనా తాగారా?**

అన్నా మంచి ప్రశ్న అడిగారు (నవ్వుతూ). ఈ దేశంలో మన తెలంగాణలో మాత్రమే మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందుతున్నది. నాడు మేమంతా ట్యాంకర్ నీళ్లు పట్టుకుంటే.. ఇప్పుడు ట్యాపులు తిప్పితే ప్రతిరోజూ నీళ్లు వస్తున్నాయి. మిషన్ భగీరథ గురించి ఎంత చెప్పినా తక్కువే. కానీ.. నెహ్రూ నుంచి నేటి ప్రధాని వరకూ ఎవ్వరూ చెయ్యని ఓ గొప్ప పని.. నల్లగొండ, తెలంగాణ నుంచి ఫ్లోరైడ్‌ను పారదోలడం. అది కేసీఆర్‌కే సాధ్యమయ్యింది.

**మేడిగడ్డపై ప్రతిపక్షాల ఆరోపణలను మీరెలా చూస్తారు?**

తెలంగాణలోని కొందరు ప్రతిపక్ష నాయకులకు ముందుగా కాళేశ్వరం ఏమిటి? మేడిగడ్డ ఏంటి? అనే క్లారిటీ రావాలి. కోట్ల రూపాయల అవినీతి అంటున్నారు కానీ.. ఎక్కడ జరిగింది? ఎలా జరిగింది? అనేది మాత్రం నిరూపించలేకపోతున్నారు. నదిలో కట్టిన మేడిగడ్డ బరాజ్‌కు సంబంధించిన ఒక పిల్లర్ కుంగిపోతే ఊళ్లు ఎలా మునిగిపోతాయి? ఒకవేళ ఏదైనా సమస్య అయితే అది ఇంజినీరింగ్ లోపంగా చూడాలి. కొన్ని రాష్ట్రాల్లో బ్రిడ్జిలే కూలిపోతున్నాయి. మరి ఎంతమంది సీఎంలను జైళ్లో పెట్టారు?. మా దగ్గర పోలవరం కట్టడానికి ముఖ్యమంత్రులే మారారు.

**ప్రత్యేక రాష్ట్రం తర్వాత మీరు గమనించిన పరిస్థితులు?**

నాటి, నేటి తెలంగాణ పరిస్థితులపై నాకు చాలా అవగాహన ఉన్నది. నాడు ఎద్దు ఏడ్చింది.. ఎవుసం ఏడ్చింది. ఓ వైపు ఎండిన పంటలు, పేదరికం, రైతు ఆత్మహత్యలు, మరోవైపు వలస బతుకులు. నేడు దేశంలో అందరికంటే ఎక్కువ సంతోషంతో ఉన్నది తెలంగాణ రైతులే. రైతుబంధు ఇచ్చి రైతన్నలను ఆదుకున్న నాయకుడు ఎవరైనా ఉన్నారా? రైతు లక్ష్యంగా ఆయన తీసుకొచ్చిన పథకాలు తెలంగాణ గ్రామీణ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చాయి. పల్లెల్లో చెరువులు నీళ్లతో కళకళలాడుతున్నాయి. పచ్చని పంట పొలాలు కనిపిస్తున్నాయి. రాత్రింబవళ్లు కరెంటు ఉంటున్నది. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, హరితహారంతో ఊళ్లు కొత్త కళను సంతరించుకున్నాయి.



**తెలంగాణలో సెటిలర్స్‌కు మీరిచ్చే సందేశం?**

20 ఏండ్లపాటు పెద్దఎత్తున తెలంగాణ ఉద్యమం జరిగినా.. ఆంధ్రా సహా ఇతర ప్రాంతాల సెటిలర్స్‌ను తన బిడ్డల లెక్క కాపాడారు కేసీఆర్. ఎందుకు ఆయనకు ఓటు వేయకూడదు? తండ్రిలాగా ఎంతలా మాట్లాడుతారో.. కొడుకులాగా అంతే కరిగిపోతారాయన (గుండెమీద చెయ్యి వేసుకొని). దయచేసి నా విన్నపం ఒక్కటే.. మీరంతా కులమతాలకు అతీతంగా ఆలోచించి, మంచివారు ఎవరు? అభివృద్ధి చేసింది ఎవరు? మనల్ని కాపాడుతున్నది ఎవరు? అనేది గుర్తించి ఓటు వేయాలి.

... రవికుమార్ తోటపల్లి

## బడుగుల విద్యలో టాప్

దళితులకు నాణ్యమైన విద్యను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నది. రాష్ట్రం ఏర్పడ్డాక పెద్ద ఎత్తున గురుకులాలను మంజూరు చేసి వేలాది మంది విద్యార్థులకు ఉచితంగా బోధిస్తున్నది. విదేశాలకు వెళ్లి ఉన్నత చదువులు అభ్యసించాలనుకునే వారికి ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నది.

- గురుకులాల ద్వారానే ఏటా 6.50లక్షల మందికి ఉచితంగా నాణ్యమైన విద్య
- బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో నామమాత్రమే..

**తెలంగాణ రాష్ట్రంలో.. TELANGANA STATE**

| కేటగిరీ | 2014కు ముందున్నవి.. | బాలికలు | బాలురు | మొత్తం | ఇంటర్ వరకు | డిగ్రీ |
|---|---|---|---|---|---|---|
| బీసీ | 19 | 165 | 162 | 327 | 261 | 33 |
| ఎస్సీ | 132 | 175 | 93 | 268 | 238 | 30 |
| ఎస్టీ | 91 | 107 | 79 | 186 | 109 | 22 |
| మైనారిటీ | 12 | 97 | 107 | 204 | 204 | 0 |
| జనరల్ | 37 | 20 | 17 | 37 | 37 | 0 |
| మొత్తం | 291 | 564 | 458 | 1,022 | 849 | 85 |

- ఒక్కో గురుకులం ద్వారా ఏటా 640 మంది విద్యార్థుల చొప్పున దాదాపు 6.50లక్షల మందికి ఉచితంగా ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్య
- ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం చేస్తున్న ఖర్చు 1.25లక్షలు

**బీజేపీ పాలిత రాష్ట్రాల్లో..**

| రాష్ట్రం | ఎస్సీ జనాభా | హాస్టళ్లు |
|---|---|---|
| ఉత్తర్‌ప్రదేశ్ | 4.13 కోట్లు | 94 |
| మధ్యప్రదేశ్ | 1.13 కోట్లు | 10 |
| గుజరాత్ | 40 లక్షలు | 28 |
| బీహార్ | 1.65 కోట్లు | 93 |

**కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో..**

| రాష్ట్రం | ఎస్సీ జనాభా | హాస్టళ్లు |
|---|---|---|
| రాజస్థాన్ | 1.22 కోట్లు | 32 |
| కర్ణాటక | 1.04 కోట్లు | 68 |

**ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టళ్లు..**

| రాష్ట్రం | హాస్టళ్ల సంఖ్య |
|---|---|
| తెలంగాణ | 1,948 |
| యూపీ | 261 |
| మధ్యప్రదేశ్ | 682 |
| గుజరాత్ | 73 |
| మహారాష్ట్ర | 374 |
| బీహార్ | 111 |
| రాజస్థాన్ | 780 |
| కర్ణాటక | 634 |
| ఏపీ | 958 |

**ఓవర్సీస్ స్కాలర్‌షిప్.. తెలంగాణ రాష్ట్రంలో..**

| కేటగిరీ | విదేశాలకు వెళ్లినవారు | ఖర్చు చేసిన నిధులు |
|---|---|---|
| బీసీ | 2,539 | 287.33 కోట్లు |
| ఎస్సీ | 935 | 167.71 కోట్లు |
| ఎస్టీ | 208 | 34.50 కోట్లు |
| మైనారిటీ | 2,402 | 394.02 కోట్లు |
| బ్రాహ్మణపరిషత్ | 617 | 64.24 కోట్లు |
| మొత్తం | 6,701 | రూ.947.8 కోట్లు |



## హై లెవల్ మార్కెట్..

బీఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చాక హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కొత్త వెజ్, నాన్ వెజ్ మార్కెట్ల నిర్మాణం, శిథిలావస్థకు చేరిన భవనాల పునరుద్ధరణ చేపట్టింది. నగరంలోని నారాయణగూడలో రూ.4 కోట్ల వ్యయంతో ప్రభుత్వం మల్టీలెవల్ మార్కెట్‌ను నిర్మించింది. మొత్తం ఐదు అంతస్తుల్లో భవనాన్ని ఏర్పాటు చేయగా, ఎన్నికల కోడ్ రావడంతో ప్రారంభం వాయిదా పడింది. బండ్లపై కూరగాయలు విక్రయించే వారికి, చిన్న చిన్న దుకాణాలు నడుపుకొనే వ్యాపారులకు ఎంతో ఉపయోగపడనున్నది. -అంబర్‌పేట

### షహర్ కీ బాత్

**హరితహారం మెరిసింది.. ఆకుపచ్చ తోరణంతో మురిసింది**



హైదరాబాద్ హరితనగరిగా దేశంలో పేరు సంపాదించింది. ఇటీవల నిర్వహించిన ఓ సర్వేలో హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించడంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. సిటీ మొత్తం గ్రీనరీతో మెరిసిపోతున్నది. మిగతా నగరాలతో పోలిస్తే మన జీవవైవిధ్యం మెరుగైంది. శివారు ప్రాంతాలన్నీ (ఔటర్ రింగు రోడ్డు చుట్టూ) ఆకుపచ్చ తోరణంతో స్వాగతం పలుకుతున్నట్లే అనిపిస్తున్నది. విడుతల వారీగా చేపట్టిన హరితహారమే ఇందుకు కారణం. దృఢమైన సంకల్పంతో పనిచేస్తే అనుకున్న ఫలితాలను సాధించవచ్చని సీఎం కేసీఆర్ నిరూపించారు.

– పుల్లన్నగారి కన్నారెడ్డి, అల్వాల్

*విజయవాడ జాతీయ రహదారిపై హైదరాబాద్ నగరానికి ముఖద్వారంగా ఉన్న ఎల్బీనగర్ అన్ని హంగులను సమకూర్చుకుంటున్నది. నాడు ఎల్బీనగర్ పేరు చెప్పగానే ట్రాఫిక్ పద్మవ్యూహమే గుర్తొచ్చేది. నేడు అండర్‌పాస్‌లు, ఫ్లై ఓవర్లు, స్కై ఓవర్ల నిర్మాణాలతో ఎల్బీనగర్ బేఫికర్‌గా మారింది.*

సీఎం కేసీఆర్ హయాంలో రూ.3,718 కోట్లతో జరిగిన అభివృద్ధితో ఎల్బీనగర్ రూపురేఖలు మారిపోయాయి. లుక్ ఈస్ట్ పాలసీ ద్వారా గ్రేటర్ మహానగరంలో తూర్పు ప్రాంతం అభివృద్ధిలో దూసుకుపోతున్నది. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో పనులు యుద్ధ ప్రాతిపదికన సాగుతున్నాయి.

... మేకల సత్యనారాయణ



ఎల్బీనగర్ చౌరస్తాలో నిర్మించిన ఫ్లై ఓవర్లు, అండర్ పాస్

• ఏరియల్ వ్యూ: ఎల్బీనగర్

# నాడు ట్రాఫికర్.. నేడు బేఫికర్

**రూ. 3,718 కోట్లతో అన్ని రంగాల్లో ఎల్బీనగర్ అభివృద్ధి.. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పక్షానే ప్రజలు**



ఫతుల్లాగూడలో ఏర్పాటు చేసిన ముక్తిఘాట్



హైదరాబాద్‌లో సమగ్ర రోడ్డు అభివృద్ధి కార్యక్రమం ప్యాకేజీ 2లో భాగంగా నియోజకవర్గంలో రూ.658 కోట్ల అంచనా వ్యయంతో 8 ఫ్లై ఓవర్లు, 3 అండర్ పాస్‌ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే దాదాపు 7 ఫ్లై ఓవర్లు అందుబాటులోకి వచ్చాయి. ఫ్లై ఓవర్, అండర్‌పాస్‌ల నిర్మాణాలతో ఇన్నర్ రింగ్ రోడ్డులో శంషాబాద్ ఎయిర్‌పోర్టు, విజయవాడ జాతీయ రహదారి, నాగార్జునసాగర్ రహదారుల్లో సిగ్నల్ ఫ్రీ ప్రయాణానికి మార్గం సుగమమయ్యింది.

**రూ.25 కోట్లతో శ్మశానవాటికలు..**

నాగోలు ఫతుల్లగూడలో హిందూ ముస్లిం క్రిస్టియన్ మతాలకు సంబంధించి ఆరు ఎకరాల్లో రూ. 25 కోట్ల వ్యయంతో శ్మశానవాటికలు ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ఆటోనగర్‌లో అంతర్జాతీయ హంగులతో కూడిన బస్‌బే 24 బస్‌స్టాపులతో ఏసీ, నాన్ ఏసీ బస్‌షెల్టర్లతో సుమారు 25 వేల మంది ప్రయాణికులను చేరవేసేందుకు నిర్మాణం ప్రారంభం కానున్నది.

**మూసీకి కొత్తందాలు..**

మూసీ నది క్లీనింగ్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. వరదలతో పేరుకుపోయిన వ్యర్థాలు, మట్టిని యుద్ధ ప్రాతిపదికన తొలగించారు. నాగోలు బ్రిడ్జి ప్రాంతం నుంచి కొత్తపేట సత్యానగర్ వరకు రెండున్నర కిలోమీటర్లు వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

**ఎస్ఎన్‌డీపీ రూ.113 కోట్లు**

నియోజకవర్గంలో రూ.113 కోట్లతో నాలా బాక్స్ డ్రెయిన్ పనులు ప్రారంభించారు. వీటిలో నాగోలు, బండ్లగూడలో పనులు పూర్తయ్యాయి. మన్సూరాబాద్, హయత్‌నగర్, ఇన్నర్ రింగ్‌రోడ్డులో పనులు సాగుతున్నాయి.

**మంచినీటి కోసం రూ.126 కోట్లు..**

నియోజకవర్గం వ్యాప్తంగా రూ.126 కోట్లు మంచినీటి సదుపాయానికి, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ కోసం రూ.140 కోట్లు ఖర్చు చేశారు. 11 రిజర్వాయర్లతో 254 కిలో మీటర్లు మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు చేపట్టారు.దేశంలో ముంబయి, బెంగళూరు తర్వాత హైదరాబాద్ లోనే రూ.2 కోట్లతో యానిమల్ క్రిమిటోరియం ఏర్పాటు చేశారు.

**రూ.24 కోట్లతో 12 స్పోర్ట్స్ కోర్టులు..**

నియోజకవర్గంలో రూ.24 కోట్లతో 12 స్పోర్ట్స్ కోర్టులు, రూ.2 కోట్లతో పార్కులు, ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో 4,000 వేల కుటుంబాలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద లబ్ధి చేకూర్చారు.